01ATP06_01ATP06.qxd 06-01-2023 PM 11:23 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 07 జనవరి 2023 పేజీలు : 04

# పార్టీలకతీతంగా సంక్షేమఫలాలు అందించిన జగనన్న - మంత్రి

ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి

బ్రహ్మసముద్రం జనవరి 06 ప్రభాతవార్త, పార్టీలకు అతీతంగా సంక్షేమఫలు అందించిన ఘనత మన సీయం జగన్ అన్న అని స్త్రీశిశు సంక్షేమశాక మంత్రి ఉషాశ్రీచరణ్ అన్నారు.గడపగడపకు వైసీ పి కార్యక్రమంలో భాగంగా మండలంలోని పాలవెంకటాపురం,జింకల దొడ్డి గ్రామాలలో కార్యక్రమంలో మంత్రి ప్రతి గడపకు తిరిగి ప్రజలకు సంక్షే మఫలాలు అందుతున్న తీరుగు అడిగి తెలుసు కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్క రికి సవక్షేమఫలాలు అందించడంలో వాలెంటీరు, సచివాలయ సిబ్బంది గ్రా మ కన్వినర్‌లు కార్యకర్తలు ముందుండి అందించాలని అన్నారు. అనంతరం పాఠశాలలో విధ్యార్థులతో కలిసి మాట్లాడి జగన్‌అన్న గోరు ముద్ద, ట్యాబ్‌ల పంపిణి వంటి కార్య క్రమాలు అమలు మన సీయం జగన్ తోనే సాధ్యంఅని అన్నారు. ఈ ప్పటి వరకు ఏప్రభుత్వం పిల్లల భవిష్యత్తులు దృష్టి లోవుంచుకొని పాలన సాగించ లేదని అన్నారు. ఈకార్యక్రమ ంలో కన్వినర్ బసవరాజు, ఎంపిపి కంభం చంద్రశేక ర్‌రెడ్డి,పాల బండ్ల చంద్రశేకర్, అయ్యన్న, తదితరులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు

# జగన్ చేసేది వర్గపోరు కాదు.. కుల ఆరాటం

**- కమ్మ సామాజిక వర్గమే టార్గెట్**
**- రాష్ట్రంలోకీలక పదవులన్నీ ఒకే సామాజిక వర్గానికే**
**- అధికార పార్టీకి ఒకనీతి.. ప్రతిపక్ష పార్టీకి ఒక నీతి**
**- ప్రతిపక్షాలను ప్రజాతంత్ర వాదులను హింసించేందుకే కొత్త చట్టం**
**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

అనంతపురం, జనవరి 6 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలోఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీల అండదండలు తనకే ఉండాలని తాను వర్గపోరాటం చేస్తానని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నాడని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో శుక్రవారం ఆయన రాష్ట్ర సహాయ కార్యదర్శి ఓబులేసు, కార్యవర్గ సభ్యుడు జగదీష్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, జిల్లా కార్యదర్శి జాఫర్ పుట్టపర్తి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్‌తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కమ్మ సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని సిఎం జగన్ ఇబ్బందులు సృష్టిస్తున్నాడన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక రాష్ట్ర క్యాబినెట్‌లో కమ్మసామాజిక వర్గం లేకుండా అసెంబ్లీ ఏ రోజు లేదని సీఎం జగన్ కులాల మధ్య చిచ్చు రాజేసేలా వ్యవహరిస్తున్నాడని మండి పడ్డారు. రాష్ట్రంలో కీలక పదవులన్నిసీఎం జగన్ తన సామాజిక వర్గానికే కట్టబెట్టుకున్నాడని ఘాటుగా విమర్శించారు.

జగన్ అధికారం చేపట్టిన అనంతరం రాష్ట్రంలో సామాజిక న్యాయం అడ్రస్ లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్దయర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు రాజారెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో ఆందోళనకు దిగిన బాధితులు

## - కలెక్టర్ మీటింగ్ హాల్ ఎదుట బైటాయింపు

మీటింగ్ హాల్ ఎదుట ఆందోళన చేస్తున్న బాధితులు , కలెక్టర్‌తో మాట్లాడుతున్న దృశ్యం

హిందూపురం, జనవరి 6 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వాసుపత్రిలో దాదాపు రెండు గంటల పాటు క్షతగాత్రుల బంధువులు వైద్యుల నిర్లక్ష్యంపై ఆందోళన చేపట్టారు. గురువారం మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన 26 మంది క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వాపత్రిలో చేర్పించారు. అయితే నిన్నటి నుండి ఎక్స్‌రేలు తీయడం, బ్లడ్ టెస్ట్ చేయడం కూడా చేయలేదని ప్రైవేటు స్కానింగ్ వెళ్లాలంటూ చెప్పడంతో వేల రూపాయలు ఖర్చు అయ్యాయని ఇంత వరకు ఎలాంటి వైద్యసదుపాయం లేదని శుక్రవారం బాధితుల బంధువులు ప్రభుత్వాసుపత్రిలో ఆందోళనకు దిగారు. సత్యసాయి జిల్లా ఏర్పడిన తరువాత ఇన్నాళ్లకు తొలిసారిగా జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ చైర్మన్ హోదాలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి కలెక్టర్ వచ్చారన్న సమాచారం తెలుసుకున్న బాధితులు మీటింగ్ హాల్ ఎదుట గంటకు పైగా కింద కూర్చుని నినాదాలు చేశారు. అయినా కలెక్టర్ వెంటనే స్పందించడంలేదని వారు నిరసిస్తూ మీ కుటుంబీకుల్లో ఎవరికైనా ఇలా ప్రమాదం జరిగాయని తెలిస్తే మీటింగ్‌లో కూర్చుని నిర్లక్ష్యం చేస్తారా అంటూ ప్రశ్నించారు. గొడవ పెరుగుతోందన్న విషయం తెలుసుకున్న ఒన్‌టౌన్, టూటౌన్ సిఐలు ఇస్మాయిల్, వెంకటే శ్వర్లు, ఎస్ఐలు అక్కడికి వచ్చి వారితో చర్చిం చారు. అనంతరం కలెక్టర్ మీటింగ్‌హాల్‌లోకి వచ్చి మాట్లాడాలని చెప్పడంతో కొందరిని లోనికి అనుమతించారు. వైద్యుల నిర్లక్ష్యం సదుపాయాలు సరిగాలేకపోవడం తదితర వాటిపై బాధితులు కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ సమస్యలు తెలుసుకునేందుకు ఇక్కడికి వచ్చానన్నారు. మీరు ఇక్కడవైద్యం సరిగాలేదని బావిస్తే బయట ఏప్రాంతాలకైనావెళ్లి వైద్ యం చేయించుకోవచ్చని సలహాఇవ్వడంతో బాధితులు ఆశ్చర్యపోయారు. చేసేదేమిలేక వారు వెనుతిరిగి వెళ్లారు.

**ఆసుపత్రి అభివృద్ధికి కృషి : జిల్లా కలెక్టర్**

హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేసేందుకు డాక్టర్లను కలెక్టర్ ఆదేశించారు. అభివృద్ధి కమిటీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆర్థోపెడిక్ విభాగం బలోపేతం చేయాల్సిన అవసరం వుందని గుర్తించామన్నారు. అమరాపురంలో జరిగిన ప్రమాదం నేపథ్యంలో ఇక్కడ ఒక డ్రిల్లింగ్ మిషన్ ఏర్పాటు చేయాలని నిర్ధారణకు వచ్చామన్నారు. సిటి స్కానింగ్ యంత్రం పనిచేయనందున పునరుద్ధరణకు చర్యలు, రోగులు బయటకు వెళ్లకుండా వైద్యసేవలు అందించాలని డాక్టర్లకు చెప్పారు. నాడు - నేడు నిధుల కింద అర్బన్‌హెల్త్ సెంటర్లను జిల్లాలో 18 చోట్ల నిర్మించడం జరుగుతోందన్నారు. వైఎస్ఆర్ వెల్‌ఫేర్ క్లీనిక్‌లను తయారు చేసుకోవాలని అర్బన్ ఏరియాల్లో కూడా ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయాల్సిన అవసరం వుందన్నారు. మూడు, నాలుగు నెలల్లో ఫ్యామిలీ ఫిజీషియన్ విస్తరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక డాక్టర్లు పాల్గొన్నారు.

# విలువలను మంట గలుపుతూ ఎక్కడా అభివృద్ధి ఊసే లేదు

## - రైతు ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి - ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో బికె.పార్థసారథి

బికె,సవితమ్మకు గజమాల వేస్తున్న దృశ్యం , మాట్లాడుతున్న బికె.పార్థసారథి

రొద్దం, జనవరి 6 ప్రభాతవార్త

ఇదేంఖర్మ మన రా ష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా నారనాగేపల్లి గ్రామంలో తేదేపా సత్యసాయి జిలా ్ల బికె.పార్థసారథి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మలు హాజరై రైతు ద్రోహి జగన్ మోహన్‌రెడ్డి విలువలు రాజకీయాలు చేస్తూ వైఎస్ఆర్ సిపిప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు. తేదేపానాయకులకు నారనాగేపల్లి పంచాయితీ కార్యకర్తలు భారీ ద్విచక్ర వాహనాలతో స్వాగతంప లుకుతూ పూల వర్షం కురిపిస్తూ టపాసులు పేల్చుతూ తప్పెట్లతో అపూర్వ స్వాగతం పలికారు. నాగభూషణ, మనోహర్, రామచంద్ర, గోవిందు, కార్యకర్తలకు బికె.పార్థసారథి, సవితమ్మలకు గజమా లతో స్వాగతించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బికె.పార్థసారది మాట్లాడు తూ.. గ్రామీణ ప్రాంతాల్లోని మోటార్లకు మీటర్లు బిగిస్తే రైతులు అడ్డుకోం డని, టీడీపీ ప్రభుత్వ హయాంలో నారనాగేపల్లికి గుడి, బడి, సిసి రోడ్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శుద్ధ జల కేంద్రం, మరుగుదొడ్లు, చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మీపంచాయితీని ఏ మి అభివృద్ధి చేశారో ఎమ్మెల్యేను నిలదీ యాలన్నారు. రాష్ట్రంలో పలు రకాల వృద్ధాప్య పెన్షన్లు 6లక్షలు తీసివేసి 2 లక్షలు మాత్ర మే కొత్తవి ఇచ్చారని, మేమేదో పెన్షన్లుపెంచి గనకార్యం చేసి నట్లు వారు చెబుతున్నారన్నారు. చంద్రబాబు కాలంలో అభివృద్ధి సంక్షేమం ఒకవైపు చేపటి ్ట ప్రజలకు, యువతకు, రైతులకు కర్షకులకు, కార్మికులకు ప్రతి ఒక్కరికీ పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి వారికి చేరవేయడం జరిగిం దన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఇసుక, మద్యం, గనుల్లో ప్రజల సొమ్ము దోచే స్తూ అక్రమంగా పలు కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఈ రోజు ఎక్కడ చూసినా నిత్యావసర ధరలు ఆకాశాన ్నంటి.. గ్యాస్, పెట్రోల్, డీజిల్, విద్యుత్ బల్లులు, అమాంతం పెంచేసి ప్రజల నడ్డి విరిచారన్నారు. ఒక పథకం అమలు చేసి దానికి నాలుగు రెట్లులాక్కోవడం జరుగుతోందన్నారు. ఇలాంటి అరాచక పాలనను తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించి ముందుకు రావాలని బికె పార్థసారథి పిలుపునిచ్చారు. ఈ నాడు చంద్రబాబుకు ఎక్కడ చూసినా జనం జైజైలు పలుకుతూ బ్రహ్మరథం పడుతున్నారని, అది జీర్ణించుకోలేని జగన్‌మోహన్‌రెడ్డి పోలీసులకు హుకుం జారీ చేసి ఎక్కడికక్కడ తెలుగు దేశం పార్టీ నాయకులను అడ్డుకుంటున్నారని, మరెంతో కాలం మీ ఆగడాలను అడ్డుకుంటామని, రాబోయే రోజుల్లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను అడిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, పార్లమెంట్ అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య, మాధవనాయుడు, చంద్రమౌలి, కన్వీనర్ నరహరి,పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు హరీష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ నాగేంద్ర, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు టైలర్ ఆంజినేయులు, మండల ప్రధాన కార్యదర్శి మురళీ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం-రాష్ట్రాభివృద్ధి

# జగనన్నతోనే సాధ్యం

**-పేదల పక్షపాతి సీఎం జగన్మోహన్‌రెడ్డి**
**-చేసిందే ప్రజలకు ధైర్యంగా చెబుతున్నాం**
**రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి**


లబ్దిదారులకు పత్రాలను ఇచ్చి పథకాలును వివరిస్తున్న ఎమ్మెల్యే

ఆత్మకూరు జనవరి 6 ప్రభాతవార్త

వైఎస్ఆర్ ప్రభుత్వం ప్రజలకు ఏమిచెప్పిందో వాటిని వందశాతం ప్రజలకు చేశామని, ప్రభుత్వం ఏం చేసిందో అదే ప్రజలకు ధైర్యంగా చేప్పే అవకాశంను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తమకు కల్పించారని రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పేర్కొనా ్నరు.శుక్రవారం ఆత్మకూరు మండలం రంగంపేట గ్రామంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతో కలసి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంచేపట్టారు. ఎమ్మెల్యే, కార్యకర్తలు, వాలంటీర్ల,సచివాలయం సిబ్బంది, అధికారులతో కలసి ఇంటింటా తిరిగి మూడున్నర ఏళ్లలో ప్రభుత్వం చేసిన సాయాన్ని వివరిస్తూ లబ్దిపత్రాలును అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి,జడ్‌పి చైర్మెన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని మధ్యవర్తిత్వం, దళారీతనం లేని సంక్షేమాన్ని నేరుగా పేదలకు చేరువేయడంలో జగన్మోహన్‌రెడి ్డ సేవలు అమోఘమని రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు.సంక్షేమ పథకాలు ను ప్రజల ముంగిటకు చేరువచేయడంలో లబ్దిదా రులకు,ప్రభుత్వానికి అనుసం ధాన వ్యవస్థగా గ్రామ,వార్డు సచివాలయం,వాలంటీర్లు వ్యవస్థను ఏర్పాటుచేసి, పాలనలో పారదర్శకత, జవాబు దారీతనం పెంపొందింపజేశారని గుర్తుచేశారు. కేవలం ఎన్నికల కోసమే వాగ్దానాలు,హామీలు గుప్పిస్తూ ప్రజలను మభ్యపెట్టే,గత రాజకీయాలకు పాతరవేసి సరికొత్త ఒరవడికి జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు.ప్రజలు దీన్ని గమనించాలని,ఇచ్చిన మాటకోసం ఎంతైనా కష్టపడే ముఖ్యమంత్రి మన రాష్ట్రాన్నికి ఉండటం ప్రజల అదృష్టంమన్నారు. ప్రతి ఇంటి వద్ద మహిళలు ఎమ్మెల్యేను అప్యాయంగా పలకరించారు.ప్రతి కుటుంబం ఏదో ఒక్క పథకం ద్వారా లబ్ధి పొందామని మహిళలు పేర్కొన్నారు.గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వం నుంచి సాయం పొందామని మహిళలు వివరించారు.ఇల్లాంటి ముఖ్యమంత్రి కలకాలం ఉండాలని కోరారు.వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎస్సీ,ఎస్టీ,బీసి,మైనార్టీ వర్గాల్లో వెలుగు నింపారన్నారు.కలల్లో కూడా ఊహించని విధంగా వారి అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో దోచుకున్నారన్నారు.జన్మభూమి కమిటీలు సిఫార్సు చేసిన వారికే పథకాలు దక్కేవన్నారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పార్టీలకు అతీతంగా కులాలు,మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో యంపిపి హేమలత,వైస్‌యంపిపి నీలిమ,విజయ్‌కుమార్,సర్పంచ్ ఉజ్జినప్ప,ఎంపిటిసి విజయ్, మాజీకన్వీనర్లు బాలపోతన్న, వడ్డిపల్లి నరసింహరెడ్డి,ఫణిరెడ్డి, అతికిరెడ్డి,వాసుదేవారెడ్డి,గూలి కొండారెడ్డి,శ్రీ సుబ్రమనేశ్వర స్వామి ఆలయం కమిటీ చైర్మెన్ డి,చంద్రశేఖర్‌రెడ్డి,ఎంపిడిఓ కొండన్న,ఆర్‌బ్యూఎస్ జేఈ హరికుమార్, యంపిటిసిలు,సర్పంచ్‌లు, డైరెక్టర్లు,కార్యకర్తలు,వాలంటీర్లు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి,జడ్‌పి చైర్మెన్ బోయ గిరిజమ్మలను స్వాగతం పలుకుతున్న రంగంపేట గ్రామ ప్రజలు

# అభివృద్ధి సంక్షేమానికి చిరునామా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ -ఎమ్మెల్యే

గడపగడపలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, జనవరి 6 ప్రభాతవార్త

అభివృద్ధి సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ చరిత్రలో నిలిచిపోయారని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కదిరి మున్సిపాలిటీలోని కుటాకుల2, 3 సచివాలయాల పరిధిలోని చెరువు కట్ట వీధి, రామస్వామి దేవాలయం వీది, ఎస్సీ కాలనీ, ఆటోనగర్, మెయిన్ రోడ్లలో ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి, మహిళలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వార్డులలోని ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలోగల సమస్యలను తెలుసుకుని అక్కడున్న ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరించాల్సిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తమ వార్డులలోని సిమెంట్‌రోడ్లు, డ్రైనేజీలు వేయించాలని అడగగా ఎక్కడ అవసరమో గుర్తించి ఎస్టిమేట్లు సిద్దం చేయాలని సంబంధిత ఇంజినీర్లకు ఆదేశించారు. అదనపు విద్యుత్ లైన్ల ఏర్పాటు కోసం కొత్తగా విద్యుత్ స్తంభాలను ఎమ్మెల్యేను కోరగా ట్రాన్స్‌కో ఏఈతో చర్చించి అదనపు పోల్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే పొజిషన్ సర్టిఫికెట్లను ఇవ్వాలని లబ్దిదారులు కోరగా అర్హులైన వారికి సర్టిఫికెట్లు ఇవ్వాలని విఆర్ఓకు ఆదేశించారు. దీంతోపాటు వాటర్‌ట్యాంకు లీకేజీ విషయమై తెలుపగా మున్సిపల్ డిఈతో మాట్లాడి నూతన ట్యాంకు ఏర్పాట చేయడమో, ఉన్న ట్యాంకును మరమ్మత్తు చేయడో త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపరిష్కారానికి గడపగడపకు చక్కటి వేదిక అయిందన్నారు. జగనన్న ఏ విధంగా కులం, మతం, వర్గం పార్టీలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతోందన్నారు. గ్రామ/వార్డు వాలెంటీర్ల వ్యవస్థ ద్వారా 4 లక్షల మందికి ఉపాధి అవకాశం కల్పించినఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందన్నారు. సంక్షేమ అభివృద్ధి పథకాలను దరి చేర్చడంలో వాలెంటీర్లు కీలక పాత్ర పోషించి అభివృద్ధికి చేయూతనందిస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షపార్టీలు బురద జల్లే ప్రయత్నాలు మానుకోవాలని ఆయన సూచించారు. 2024 ఎన్నికల్లో మరోసారి ప్రతిపక్ష పార్టీకి తగిన గుణపాటం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, వైస్ చైర్మన్ కొమ్ముగంగాదేవి శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ రమేష్‌రెడ్డి, కౌన్సిలర్లు మురళీ, రంగారెడ్డి, షాను, ఎస్కేవలి, వైసీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

## - ఎమ్మెల్యేకు హారతులతో స్వాగతం పలికిన మహిళలు - గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలగుండ్ల

గోరంట్ల, జనవరి 6 ప్రభాతవార్త

గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదిం చాలని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. మండలంలోని బూదిలి పంచాయతీలోని గంగాదేవిపల్లి, పాపిరెడ్డిపల్లి, రామన్నపల్లి గ్రామాల్లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో మహిళలు భారీ ఎత్తున పూలవర్షం కురిపిస్తూ హారతులు పడుతూ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ప్రతి గడపకు వెళుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు ఇంటింటికి అందించాలన్న లక్ష్యంతో ఆనాడు పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి అందు తున్నాయా లేదా అంటూ ఇప్పటి వరకు అందిన పథకాలను వివరిస్తూ ఇంకా సమస్యలు ఏమైనా వుంటే పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి వుందని తప్పనిసరిగా అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులందరికి అందచేస్తామని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్‌చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు రఘురామిరెడ్డి, సర్పంచు ఆం జనేయులు, బోర్‌వెల్ రాము, ఎంపిపి ప్రమీల మూర్తి, మం డల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప, పట్టణ కన్వీనర్ ధను ంజ యరెడ్డి, సెంట్రల్‌బా ంకుడైరెక్టర్ పాటూరిశంకర్‌రెడ్డి, మార్కెట్ యార్డువైస్‌చై ర్మన్ నూర్‌మ హమ్మద్, జెడ్‌పి కో ఆప్షన్ మెంబర్ డాక్టర్ బాష, ఎంపిడిఓ రఘునాథగుప్తా, తహ శీల్దార్ రంగనాయకులు, సిఐ సుబ్బరాయుడు, ఎఐ మహబూబ్‌బాష, వైస్ ఎంపిపి నాగభూషణంరెడ్డి, పేక్ కార్పోరేషన్ డైరెక్టర్ ఫకృద్దిన్, అగ్రి చైర్మన్ పోతుల రామకృష్ణా రెడ్డి, సర్పంచులు సరోజా నాగేనాయక్, ప్రభావతి, అశ్వర్థరెడ్డి,నరిసిరెడ్డి, ఆది,వెంకటరమణ, ప్రభాకర్ స్వామి, ఉపసర్పంచు బుల్లెట్ బాబు, శ్రీనివాసులు, రంగారెడ్డి, చిటా ్ట తులసికుమార్, ఇదయ తుల్లా, అతావుల్లా, నరసింహారెడ్డి (సమర), మిక్చర్ కృష్ణారెడ్డి, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.


వృద్ధునితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## దుర్గాదేవికి విశేష పూజలు

**లేపాక్షి, జనవరి 6 ప్రభాతవార్త :** శిల్పకళారామంగా పేరొందిన లేపాక్షి వీరభద్రాలయంలో వెలసిన దుర్గాదేవికి శుక్రవారం భక్తులు విశేషంగా పూజలు నిర్వహించారు. ఉదయం దుర్గాదేవి, వీరభద్రస్వామి, పాపనాశేశ్వరస్వాములకు ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాసులు, అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో స్వామివారు, అమ్మవారిని అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. దుర్గాదేవికి జరిగిన ప్రత్యేక పూజల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం కాంపౌండ్, గ్రిల్ ప్రారంభోత్సవం

కాంపౌండ్‌ను ప్రారంభిస్తున్న ఎంపిపి పెద్దన్న

**బెలుగుప్ప, జనవరి 6 ప్రభాతవార్త :** మండల పరిధిలో ఎంపి రంగయ్య, ఎంపిపి పెద్దన్న ఆధ్వర్యంలో డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి కాంపౌండ్ వాలు, గ్రిల్‌ను ప్రారం భోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి పెద్దన్న మాట్లాడుతూ.. డా.అంబేద్కర్ గురించి, ఆయన ఆశయాల గురించి వచ్చిన వారికందరికీ సలహాలు, సూచనలు అందించారు. ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆయన వల్ల ఎస్సీ, ఎస్టీ, బిసిలు రిజర్వేషన్లు పొదుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వెంకటరెడ్డి, సర్పంచులు రామిరెడ్డి, పెద్దన్న, రమనేపల్లి రమేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## మండల యూత్ వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు ముత్యాలు

మండల యూత్ వైస్ఆర్‌సిపి అధ్యక్షులు ముత్యాలు

**శెట్టూరు, జనవరి 6 ప్రభాతవార్త :** మండలంలోని లక్ష్మంపల్లి పంచాయితీ కంబాలపల్లి ఎర్రబోరెపల్లిలో జరగబోయే టువంటి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం గడపగడపకు ప్రజల ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నాట్లు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషాశ్రీ చరణ్ పాల్గొనబోతున్నారు. కావున మండలంలోని ప్రతి ఒక్క ప్రభుత్వ అధికారి, సచివాలయ సిబ్బంది, ముఖ్య నాయకులు పార్టీ అభిమానులు ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా స్థానిక మండల యూత్ వైఎస్ఆర్ సిపి ప్రెసిడెంట్ ఒకప్రకటనలో తెలిపారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ఆత్మహత్య పాల్పడిన జింకల శ్రీనివాసులు

**గుంతకల్లు, జనవరి 06 ప్రభాత వార్త :** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డు సమీపంలో గల 60 అడుగులరోడ్డు ప్రాంతంలో నివాస ముంటున్న జింకల శ్రీనివాసులు (55) అనే వ్యక్తి శుక్రవారం చెట్టుకు ఉరివే సుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు సదరు ప్రాంతంలో ఓ వాహనంలో టిఫెన్ సెంటర్‌గా హోటల్ నడుపుతూ జీవనం సాగిస్తున్నారన్నారు. అతని భార్య గత 8యేళ్లక్రితం జరిగిన ఓరోడ్డుప్రమాదంలో మృతిచెందగా మరో వివాహి తతో సహజీవనం కొనసాగిస్తూ ఇరువురి సంతానంతో హోటల్ నిర్వహణగా కుటుంబజీవనం సాగించేవాడన్నారు. గతమూడేళ్లుగా అనారోగ్యం బారినపడ టంతో అతిగా మధ్యంసేవించడం వారిరువురిమధ్య మనస్పర్థలకు దారితీసిం దన్నారు. దీంతో ఇంటి సమీపంలోని ఆరుబయలు స్థలంలో ఉన్న ఓ చెట్టుకు తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెల్లవారుజామున గుర్తించి న స్థానికులు తమకు సమాచారం అందించారన్నారు. తాము సంఘటనా స్థలంకు చేరుకుని చట్టపరంగా కేసు నమోదుతో మృతుని బంధువుల వాంగ్మూలంతో శవపంచనామా నిర్వహిస్తూ తదుపరి మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.

## పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

-నూతన పింఛన్ల పంపిణీలో వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి

లబ్దిదారులకు కొత్త పింఛన్లను పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి

**ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త**

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకివచ్చి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మండల వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రాకెట్ల గ్రామ సచివాలయంలో శుక్రవారం గ్రామ సర ్పంచ్ శివమ్మ అధ్యక్షతన జరిగిన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు పింఛన్ మోత్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వై.శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో పింఛన్‌దారులు ఎవరైనా చనిపోతే తప్ప అర్హత కల్గిన ఇతరులకు పింఛన్ మంజూరు అయ్యేది కాదని ఇప్పుడు అలాంటి పరిస్థితులకు తావులేకుండా అర్హత కల్గిన ప్రతి ఒక్కరికీ పింఛన్లను అందిచడం జరుగుతోందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ప్రతి వాగ్దానాన్ని సీయం జగన్ అమలు చేసి మాట ఇస్తే మడమ తిప్పడని నిరూపించుకొంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దయ్యాల నాగరాజు, రామిరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసులకు గీత కార్మికుల ఫిర్యాదు

పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

**హిందూపురం, జనవరి 6 ప్రభాతవార్త :** హిందూపురం, పరిగి, లేపాక్షి, చిలమత్తూరు ప్రాంతాలకు చెందిన కల్లుగీత కార్మికులు శుక్రవారం పెద్దసంఖ్యలో స్థానిక ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్‌కు తరలివచ్చారు. కొద్దిరోజులుగా సోషియల్ మీడియాలో ఫేక్‌న్యూస్‌లో పోస్టులు చేస్తూ తమపై బెదిరింపులకు దిగుతూ అక్రమంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని వారిపై కఠిన చర ్యలు తీసుకోవాలని ఆర్య ఈడిగ గౌడ సంక్షేమ సంఘం నాయకులు, గీత కార్మికులు లిఖితపూర్వకంగా పోలీసులను కోరారు. సంఘం అధ్యక్షులు పుల్లయ్యగౌడ్, రామకిష్టప్ప, మున్సిపల్‌కౌన్సిలర్ కొట్నూరు మల్లి, ప్రశాంత్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ హరినాథ్, దేవేంద్రప్ప, లేపాక్షి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా గీత కార్మిక రంగంపై ఆధారపడి జీవిస్తుండగా వ్యవస్థను భ్రష్టు పట్టించేందుకు బ్లాక్‌మెయిల్‌కు దిగుతున్నారన్నారు. అంతేకాకుండా సంఘం నాయకులు రామకిష్టప్పపై నవీన్ అనే వ ్యక్తి పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేశాడని ఆరోపించారు. అనంతరం పోలీసుస్టేషన్ ఆవరణ వెలుపల గీత కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు.

## నిరుపేదలకు అన్నదానం

నిరుపేదలకు అన్నదానం చేస్తున్న మండల బూత్ కన్వీనర్

**శెట్టూరు, జనవరి 6 ప్రభాతవార్త :** మండ లం స్థానిక మండల బూత్ కన్వీనర్ మిద్దె సుధాకర్ తన కూతురి పుట్టినరోజును ఎంతో గొప్పగా నిర్వహించకుం డా తను చేసే కార్యక్ర మం పది మందికి ఉపయోగపడాలని తన పుట్టిన రోజు (శుక్రవా రం) అనాధాశ్రమం నిరుపేదలకు 1000 మందికి కడుపు నిండా భోజనం పెట్టి మహోన్నత కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. ఈ సందర్భంగా మండల బూత్ కన్వీనర్ మాట్లాడుతూ.. తన కూతురు ఈ మధ్యనే తమ కుటుంబాన్ని వదిలి ఆ భగవంతుని దగ్గర చేరిందని తమకూతురి జ్ఞాపకార్థం ఇక ముమ్ముందు మరెన్నోమహత్తర కార్యక్రమాలను మేము చేయదలుచుకున్నామని వారు చెప్పుకొచ్చారు. ఇంత మంచి కార్యక్రామన్ని ఆచరించిన బూత్ కన్వీనర్‌కు వారి కుటుంబ సభ్యులకు నిరాశ్రయులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చంద్రబాబు ప్రజలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకొంటున్నారు..!

-గడప గడపకు మన ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

కొర్రకోడు గ్రామంలో రెండవరోజు ప్రజలకు బ్రోచర్లు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త**

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకొంటున్నారని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి వాపోయారు. నియోజకవర్గంలోని కూడేరు మండలం కొర్రకోడు గ్రామంలో 2వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగగా ఆయన హాజరయ్యారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల బ్రోచర్లు పంపిణీ చేసి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో తనకు 40 ఏళ్ళ అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు హుందాగా రాజకీయాలు చేయడంలేదన్నారు. నిన్నటిరోజు కుప్పం పర్యటన సందర్భంగా చంద్రబాబు వ్యవహరించిన తీరు అతి జుగుస్పాకరంగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలోగడిచిన మూడున్నరేళ్ళలో విప్లవాత్మకమైన మార్పు చోటు చేసుకున్నాయని సీయంజగన్ తీసుకొచ్చిన సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ, రైతుభరోసా కేంద్రాలు నేడుదేశానికేఆదర్శంగా నిలుస్తున్నాయ న్నారు. నాడు-నేడు పనులతో పాఠశాలలు, ఆసుపత్రుల రూపురేఖలే మారిపోయాయని విద్య, వైద్యం మెరుగుపడిందని పేర్కొన్నారు.

ప్రజా సమస్యలు అడిగి తెలుసుకొంటున్న దృశ్యం

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**గుత్తి, జనవరి 6 ప్రభాతవార్త :** గుత్తి ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలో 220 కిలోవాట్స్ పవర్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం వుంటుందని ఎఇ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గుత్తి, పామిడి, పెద్దవడుగూరు మండలాల్లో ఉదయం 8 నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలపివేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వైకాపా ప్రభుత్వంకు వారధిగా సచివాలయాలు...

- ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రభుత్వ రథసారథులు వాలంటీర్లు... - ఎంఎల్ఎ వై.వెంకట్రామిరెడ్డి

" గడప గడపకు - మన ప్రభుత్వం " కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ వై.వెంకట్రామిరెడ్డి

**గుంతకల్లు, జనవరి 06 ప్రభాతవార్త :** ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రభుత్వ రథసారథు లుగా వాలంటీర్లు, వైకాపా రాష్ట్ర ప్రభుత్వ వార ధిగా సచివాలయాల పనితీరుగా ప్రభుత్వం అందించే పథకాల అమలులో నిష్పక్షపాతంగా అర్హులైన లబ్దిదారులకు లబ్దిచేకూర్చ డమే లక్ష్యంగా మీమీ విధులను నిర్వహించాలని సుతిమెత్తంగా ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " గడప గడపకు మన ప్రభుత్వం " శుక్రవారం మండలపరిధిలోని కసాపురం గ్రామంలో మూడవరోజు కొనసాగిన కార్యక్రమంలో ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటా సందర్శించి ఆయా కుటుంబక్షేమాలతో పాటు వారి వారి సమస్యలపై ఆరా తీశారు. దీంతో పలువురు కుటుం బాల సభ్యులు తమ సమస్యల వివరణలో భాగంగా స్థానికంగా గ్రామ సచివాలయ కార్యాల యంలో అధికార సిబ్బంది తమ పట్ల పలు సమస్యల పరిష్కారంలో స్పందిం చడం లేదని, సచివాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా వారు విధినిర్వహణ భాధ్యతల లో నిర్లక్ష్యం తీరుగా పట్టించుకునే నాథులు కరవయ్యారని ఆయన దృష్టికి తెచ్చారు. దీంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ సచివాలయాలు వైకాపా ప్రభుత్వంకు వారధులుగాను, ప్రజాసమస్యల పరిష్కారంలో వాలంటీర్లు ప్రభుత్వ రథసారథులుగా ఉన్నారని భావించా మని, ప్రస్తుతం అందుకు విరుద్దంగా సచివాలయాల విధుల నిర్వహణ ఉన్నట్లు ప్రజలు తన వద్ద ఫిర్యాదుగా పేర్కొంటున్న తీరు భాధాకరంగా ఉందన్నారు. ప్రస్తుతం వైకాపా ప్రభుత్వంపై అవాకులు చవాకులుగా ప్రజలను పక్కదారి పట్టించే తీరులో ప్రచారాలు జరుగుతున్న తీరుపై మీరు జాగృతం కావాలని, వైకాపా ప్రభుత్వం పట్ల ప్రజాదరణ పెరగాలన్నారు. ఏదిఏమైనా మీ సేవల పట్ల ప్రజాదరణ పెరిగి ప్రజాతీర్పుతో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో వైకాపా ప్రభుత్వం మరోమారు అధికారంలోకి వచ్చేలా మీ విధులు ఉండాలని ప్రజాసేవ విధులలో అలసత్వం వద్దు అని, పార్టీ కార్యాలయాలు కాకుండా లబ్దిదారులకు పథకాల లబ్ది చేకూర్చడమే మీ లక్ష్యం కావాలని హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిద మండల శాఖల కార్యాలయాల అధికారులు, సిబ్బంది, సచివాలయం కార్యాలయం సిబ్బందితో పాటు, వైకాపా పార్టీ పట్టణ, మండల శ్రేణులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతికి సంక్రాంతి పండుగ ఆనవాలు...

- మహిళల సృజనాత్మక శక్తికి రంగవళ్లికలు నిదర్శనాలు.... - కళాశాల ప్రిన్సిపల్ పి.గోపాల్

విధ్యార్థుల రూపకల్పనలోని రంగవల్లికలు దృశ్యాలు.

**గుంతకల్లు, జనవరి 06 ప్రభాత వార్త :** హిందూ సాంప్రదాయ తెలుగు పద్దతులలో సంక్రాంతి పండువ ప్రతీతిగా భారతీయ సంస్కృతికి ఆనవా లని, సదరు పండువను పురస్కరించుకుని మహిళలు వారి వారి ఇంటి ముంగిట ప్రత్యేకతగా సాంప్రదాయాల పాటింపుతో వివిద రంగవల్లికల రూపకల్పనలతో శుభప్రదంకు సంక్రాంతి పండువ రంగవల్లికల నిర్వహణ మహిళలలోని సృజనాత్మకత శక్తి ఐక్యతకు, ఆనందానికి ప్రతీకలన్నారు. ఈక్రమంలో కళాశాల ఆవరణలో మన భారతీయ ప్రాచీన సాంప్రదాయాల దేశ సంస్కృతి ప్రతిబింబించే గౌరవభావాల రీతిన పర్యావరణహితమైన రసాయన రహిత రంగవల్లికల రూపకల్పనలో విధ్యార్థులు తెలుగుతనం ఉట్టిపడేలా తీర్చిదిద్దిన వైనం అభినందనీయమన్నారు. ప్రస్తుతం సంక్రాంతి పండువ విశిష్టతగా విధ్యార్థుల ప్రతిభలో సమకాలీన, సామాజిక, వర్ధమాన అంశాల పట్ల అసాధారణమైన తీరులో ఎన్నో సందేశాత్మకతతో పాటు ఎంతో శుభపరిణామంతో కూడిన కళాత్మకత దక్షతను ప్రదర్శించడం ఆనందంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సదరు మహిళా సాధికారిత విభాగం కన్వీనర్ వెంకటసుబ్బమ్మ, కార్యదర్శి శ్రావణిలు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు బసెట్టి క్రిష్ణయ్య, పి.శ్రీనివా సులులతో పాటు అధ్యాపకులు డాక్టర్ సుభాషిణి,వాణి,భారతి, సువర్ణ,యశోధ,లాస్య,డాక్టర్ పూజారి గోపి,సురేష్‌బాబు, ఎం.శ్రీనివాసులు, డి.వెంక టేశ్వర్లు, టి.వెంకట రమణ, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

నిర్వచనంగా గొబ్బెమ్మల ఏర్పాటుగా తీర్చిదిద్దుటలో వారిలోని సృజనాత్మక శక్తికు నిదర్శనాలని కళాశాల ప్రిన్సిపల్ పి.గోపాల్ ఉద్ఘాటించారు. శుక్రవా రం స్థానిక శ్రీ శంకరా నందగిరిస్వామి డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారిత విభాగం సభ్యుల ఆధ్వర్యంలో విధ్యార్థులకు రంగవల్లికల పోటీల కార్యక్రమం నిర్వహణలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రస్తుత యాంత్రిక జీవనశైలిలో మన పండువలు సాంప్రదాయాలకు నిలయాల నగ్న సత్యంగా ఎన్నోవిశిష్టతల ప్రాధాన్యతలో భాగంగా

## గ్రామాల్లో స్మశాన వాటికల సమస్యలను పరిష్కరించండి

-ఆర్డీఓ జె.రవీంద్రకు విన్నవించిన డీజీహెచ్ఎస్ఎస్ వ్యవస్థాపకులు మీనుగ గోపాల్

ఆర్డీఓ జె.రవీంద్రకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త :** గ్రామాల్లో నెలకొన్న స్మశాన వాటికల సమ స్యలను పరిష్కరించా లని కోరుతూ ఆర్డీఓ జె.రవీంద్రకు దళిత గిరిజన హక్కుల సాధన సమితి వ్యవ స్థాపక అధ్యక్షుడు మీనుగ గోపాల్ వినతిపత్రం అందజేశారు. శుక్రవారం గుంతకల్లులో ఆర్డీఓను కలిసిన ఆయన జిల్లా వ్యాప్తంగా వివిద గ్రామాల్లో స్మశాన వాటిక సమస్యలతో ముఖ్యంగా దళిత, గిరిజనులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తీ అయినా నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు కనీస మౌళిక వసతులు అందుబాటులో లేక అష్టకష్టాలు పడుతున్నారన్నారు. గ్రామాల్లో స్మశాన వాటికలు లేక ఎవరైనా చనిపోతే వాగులు, వంకలుపారే ప్రదేశాల్లో శవాలను పూడ్చుకోవాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలోనే స్మశాన వాటికలకు ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీజీహెచ్ఎస్ఎస్ ఉరవకొండ అధ్యక్షుడు సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి దుద్దేకుంట సాకే తిప్పయ్య, వజ్రకరూరు పాల్ తదితరులు పాల్గొన్నారు.

## మోపిడిలో గ్రామస్థాయి పీసీ పీఎన్‌డీటీ కమిటీ ఏర్పాటు

-గ్రామస్థులకు గర్భస్థ లింగనిర్ధారణ నిరోధక చట్టంపై అవగాహన

మోపిడిలో గర్భస్థ లింగనిర్ధారణ నిరోధక కమిటీ సమావేశం దృశ్యం

**ఉరవకొండ, జనవరి 6 ప్రభాత వార్త :** మండల పరిధిలోని మోపిడి గ్రామంలో శుక్రవారం గ్రామస్థాయి పీసీ పీఎన్‌డీటీ కమిటీ ఏర్పాటు, తొలి సమా వేశం రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సీహెచ్‌సీ సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఆధ్వర్యంలో గ్రామంలో గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై ర్యాలీ, అవగాహన కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భంలో ఉన్నది ఆడ, మగ అని తెలిసుకొని ఆడ తేలితే కొంత మంది గర్భస్రావం చేయించుకొంటున్నారని తద్వారా సమాజంలో ఆడపిల్లల సంఖ్య తగ్గి మగ పిల్లల సంఖ్య పెరిగి భవిశత్తులో ఎన్నో అనర్థాలకు కారణం అవుతోందన్నారు. పరీక్షల కారణంగా తల్లుల ఆరోగ్యం కూడా పాడవుతుందని ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు, బలవంతపు గర్భస్రావంవల్ల కలిగే అనర్థాల గూర్చి అవగాహన కల్పించారు. కీటక జనిత రోగాలైన డెంగ్యూ, మలేరియా తదితర జ్వరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యలు, డ్రై డే ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి సీపీ పీఎన్‌డీటీ కమిటీ సభ్యులైన సచివాలయ ఏఎన్ఎం అనూష, మహిళా పోలీస్ ఉమ, అంగన్‌వాడీ కార్యకర్తలు పార్వతి, ఉమాదేవి, ఆశా కార్యకర్తలు అనంతమ్మ, ఓబులమ్మలతో సీఓ భగవాన్‌దాస్ పాల్గొన్నారు.

## 14వ తేదీలోగా రైతులు పీయం కిసాన్ ఈకేవైసీ చేయించుకోవాలి

-ఈ-పంట నమోదు పరిశీలన, ఆర్‌బీకేల సందర్శనలో ఏఓ శశికళ

ఈ-పంట నమోదను పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి శశికళ

రైతు భరోసా కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న ఏఓ శశికళ

**ఉరవకొండ, జనవరి 6 ప్రభాత వార్త :** ఈనెల 14వ తేదీలోగా రైతులు పీయం కిసాన్ ఈకేవైసీ చేయించు కోవాలని మండల వ్యవ సాయాధికారి శశికళ సూచిం చారు. శుక్రవా రం ఏఓ మండల పరి ధిలోని రేణిమాకు లపల్లి, బూదగవి, ఉరవకొండ రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేసి వాటి పరిధిలో జరుగుతున్న పీయం కిసాన్ ఈకేవైసీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ శశికళ మాట్లాడుతూ ఉరవకొండ మండలంలో 3,328 రైతులు ఇంకా ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉందని వారు దగ్గరలోని మీసేవ, లేదా సీఎస్‌సీ కేంద్రాల్లో ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఈకేవైసీ చేయించుకుంటేనే తదుపరి విడత పీయం కిసాన్ డబ్బు ఖాతాల్లో జమ అవుతుందన్నారు. ఈ-పంట నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి ఏఓ సూచించారు.

## ముగిసిన మోరుబాగిలు చెరువు వేలం

**గుడిబండ, జనవరి 6 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మోరుబాగిల్ గ్రామంలో సర్పంచులు తిప్పేస్వామి, నారాయణ ప్పల ఆధ్వర్యంలో చెరువులో చేపల పెంపకానికి వేలం పాటను నిర్వహిం చారు. ఈ సందర్భంగా చెరువు వేలం పాటను గుడిబండ గ్రామానికి చెందిన గోవిందరాజు 3.62 లక్షల రూపాయలకు అత్యధికంగా వేలం పాటను పాడి దక్కించుకున్నారు.

వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

ఈ కార్యక్రమంలో గుణేవోరుబాగిల్ సర్పంచు నారాయణప్ప, ఈఓఆర్డి నాగరాజు నాయక్, ఎంపిటిసి రాజ్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి రమేష్, వార్డు మెంబర్లు నింగమ్మ, కరియమ్మ, ఈరమ్మ పాల్గొన్నారు.

# మీ తలరాతను మార్చుకొనే శక్తి మీకే ఉంది

## - పేదరికాన్ని జయించే శక్తికూడ మీకేఉంది - ఆర్‌జెడి

బుక్కరాయసముద్రం, జనవరి 6 ప్రభాతవార్త

మీ తలరాతలను మార్చుకొనే శక్తి విద్యార్థులుగా మీకే ఉంది పేదదరికాన్ని జయించేశక్తికూడ మీకే ఉందని ఆర్‌జెడి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు సమీపంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను తనిఖీచేశారు. ఈ సందర్భంగ ఆయన విద్యార్థులతో మాట్లడుతు కష్టపడి చదవాలని కష్టపడితే ఫలితం తప్పకుండా ఉంటు ందన్నారు. తలరాతలు మార్చుకోవాలంటే బాగా చదువుకోవా లి, మొదట మీ మైండ్‌సెట్ మార్చుకోండి విద్యార్థులందరికి అదేగా లి, అదే వెలుతు రు, అదే క్లాసులు అదే టీచ్చర్. కొందరు మాత్రం వికసిస్తున్నారు. కొందరు వెనుక బడుతున్నారు. కారణం సరిగ్గా చదవకపోవడం మీకు ఒకరితో పనిలేదు బాగా చదవాలనే ధ్యేయాన్ని పెట్టుకోవాలి అమ్మాయి లు ఎవ్వరూ కూడ ఎలాంటి ఇబ్బందులు పడకూడదు. బాగా చదవినపుడే మంచి గుర్తింపు వస్తుందన్నారు. అంత కుమునుపు పాఠశాలను ప్రతి గదిని పరిశీలించారు. 8వ విద్యార్థులకు ట్యాబ్‌లు అందినాయా లేదాని అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులకు చక్కటి మోటివేషన్ క్లాసు ఇచ్చాడు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట డైట్ ప్రిన్సిపాల్ రామ కృష్ణ, ఇఇ శివకు మార్, ఎం ఈఓ గురుప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామలాదే వి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లడుతున్న ఆర్‌జెడి వెంకటకృష్ణారెడ్డి

# బాబు పర్యటనను అడ్డుకోవడం హేయమైన చర్య

## టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జనవరి 6 ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటిస్తుంటే ప్రభుత్వం అడ్డుకోవడాన్ని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఆమె పత్రికా పర్యటన విడుదల చేస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 1ని రద్దు చేయాలని కుప్పం నుంచి ఏడు సార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారన్నారు. రాజకీయాల్లో 44 సంవత్సరాలు సుదీర్ఘ అను భవం ఉన్న ఆయనను అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ఎక్కడకు వెళ్లినా ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నా రన్నారు. వృద్ధులకు పెన్షన్లు కట్ చేస్తామని బలవంతంగా వైసీపీ సభలకు రప్పిస్తున్నారని ఆయన విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అసాంఘీక కార్యకలాపాలు పెరిగాయని అన్నారు. జగన్ మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల్లో ప్రజలు 151 సీట్లు ఇచ్చి గెలిపిస్తే ప్రజాస్వామ్య బద్ధంగా పాలించకుండా నియంతలా వ్యవహరిస్తున్నారన్నారు. జగన్‌మో హన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి పాదయాత్రలు చేసినప్పుడు వారికి రక్షణ ఏర్పాటు చేసింది టీడీపీ కాదా అని పేర్కొన్నారు. అధికారం శాశ్వితం కాదని ఆమె తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందని టీడీపీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

నియోజకవర్గ ఇన్ చార్జ్ బండారు శ్రావణిశ్రీ

# చెత్తపై పన్ను విధానాన్ని వ్యతిరేకించాలి

## - స్టాండింగ్ కమిటీ సభ్యులతో సీపీఎం నేతలు

అనంతపురం,

జనవరి 6 ప్రభాతవార్త

నగరపాలక సంస్థలో స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో చెత్తపై పన్ను విధానాన్ని వ్యతిరేకించాలని స్టాండింగ్ కమిటీలో తీర్మా నంచే యానలి సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలోకమిషనర్‌కి వినతి పత్రం అందించారు. నగరంలో 50 డివిజన్లు ఉంటే 48 డివిజన్లలో వైఎస్ఆర్‌సిపి కార్పోరేటర్లే అధికారంలో ఉన్నారు. వారు ఏ కౌన్సిల్ సమా వేశంలో కూడా చెత్త పైన పన్ను విధానాన్ని వ్యతిరేకించిన పాపాన పోలేదు. కనుక రానున్న రోజుల్లో అనంత ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఇప్ప టికైనా స్టాండింగ్ కమిటీలో చెత్తపై పన్నును వ్యతిరేకించమని స్టాండింగ్ కమిటీ సభ్యులకు మేయర్‌కి కమిషనర్‌కి సీపీఎంగా డిమాండ్ చేస్తున్నా మన్నారు. అలాగే కౌన్సిల్‌లో కూడా చెత్తపై పన్ను విధానాన్ని వ్యతిరేకంగా తీర్మానం చేయాలన్నా రు. శ్రీనగర్‌లో మురికి కాలువలు రోడ్లు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని స్టాం డింగ్ కమిటీ తీర్మానం చేయమని నగర కమిటీగా అభ్యర్థించడం జరిగినది. కమిషనర్, మేయర్ సానుకూలంగా స్పందించారు. చెత్తపై పన్ను విధానాన్ని కూడా స్టాండింగ్ కమిటీలో చర్చిస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు వలి, ప్రకాష్, ముస్కిన్, మసూద్, వెంకటేష్, ప్రసాద్, రాజా, జీవా, రాజు, రామాంజి, దేవా, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మేయర్‌తో మాట్లాడుతున్న సిపిఎం నేతలు

# కెజిబివిని ఆకస్మిక తనిఖీ చేసిన బొమ్మనశ్రీరామిరెడ్డి

విద్యార్థులతో మాట్లాడుతున్న బొమ్మనశ్రీరామిరెడ్డి

విద్యార్థులతో భోజనం చేస్తున్న బొమ్మనశ్రీరామిరెడ్డి

శింగనమల, జనవరి 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కెజిబివిని శుక్ర వారం మధ్యాహ్నం సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అడిగి వారికి ఉన్న సౌకర్యాలను, వారికి అందుతున్న పౌష్టికాహార వివరాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. కెజిబివిలో విద్యార్థులకు నాణ్యమై న ఆహారం, మంచి విద్యను అంది స్తున్నట్లు తెలిపారు. సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట వైకాపా నాయకులు డాక్టర్ శివశంకర్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ ఆలీ బాషా, భాస్కర్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నాయకుడు ఆదినారాయణ నాయక్‌కు పితృవియోగం

## కె.వెంకట నాయక్ మృతదేహానికి నివాళులర్పించిన పలువురు నాయకులు

అనంతపురం రూరల్, జనవరి 06ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీ వైఎస్సా ఆర్‌సిపి నాయకుడు కె.ఆదినారాయణ నాయక్‌కు పితృవియోగం కలిగింది. గురువారం తెల్లవారుజామున వైఎస్సాఆర్‌సిపి నాయకుడు కె.ఆదినారాయణ నాయక్ తండ్రి కె.వెంకట నాయక్(80) ఆనారోగ్యంతో మృతి చెందడంతో మృతుని కుటుంబ సభ్యులలో తీవ్ర విషాదఛాయలు అలుకున్నాయి. ఆది నారయణ నాయక్ తండ్రి కె.వెంకట నాయక్ మృతి చెందడంతో ఆయన మృతి చెందిన విషయంను స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న పలువురు వైకాపా నాయకుడు స్థానిక నాయ కులతో కలిసిమృతుడ వెంకట నాయక్ మృతదేహానికి పూలమాల వేసిని వాళులు అర్పించారు. అనంతరం వారుకుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ఆధైర్యపడకండి, అండగా ఉంటామన్ని కుటుంబ సభ్యులకు భరోసాకలిపించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చలని ఆ భగవంతుడుని ప్రార్థిస్తూ మృతుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో వైకాపా ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, పంచాయితీ సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు.

మృతిచెందిన కె.వెంకట నాయక్

# కట్టకిందపల్లిని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నాం

## సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి.

అనంతపురం రూరల్, జనవరి06ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కట్టకిందపల్లి గ్రామ పంచాయితీని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామని గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలైన డ్రైనేజీ కాలువలు, సిసిరోడ్లు వేయించి ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా చేస్తున్నామన్నారు. అందులో భాగంగా పంచాయితీలోని చౌడమ్మ దేవాలయం సమీపంలోని వీధిలో డ్రైనేజీ కాలువలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వారి ఇబ్బందులు పరిష్కరం కోసం పంచాయితీలోని రూ.6 లక్షల నిధులతో వీధికి ఇరువైపులా 300 మీటర్ల దూరం వరకు డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. పంచాయితీ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగడం జరుగుతుందన్నారు.

కాలువలు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

# సమస్యల నిలయంగా యస్‌కెయూ

## - ఎబివిపి నాయకులు వాల్మీకి చెన్నయ్య

ఎస్కేయూ,

జనవరి 6 ప్రభాతవార్త

.ప్రస్తుత ఎస్‌కెయూనివర్సిటీ విసి బాధ్యతలు చేపట్టిన సమయంలో నిర్మా ణాత్మక మార్పులు తీసుకొస్తాం, అభివృద్ధిలో పరుగులు అని చెప్పిన మాటలు ఇవి. అభివృద్ధి అంటే ఉన్న రోడ్లలో గుంతలు పూడ్చలేని వారు ప్రస్తుతానికి అవసరం లేని చోట్ల రోడ్లు వేయటమా లేక రెండు మూడు బిల్డిం గ్‌లు కట్టడమా అని ఎబివిపి నాయకులు ప్రశ్నించారు. యూనివర్సిటీ విద్యార్థులకు ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ ఉపయోగపడే ఏ ఒక్క పని చేయలేదన్నారు. యూనివర్సిటీ లో జరిగే అడ్మిషన్లు ఒకసారి పరిశీలిస్తే 50 శాతం సీట్లు కూడా భర్తీ కాలేదు అంటే యూనివర్సిటీ వ్యవస్థపైన విద్యార్థులకు ఉన్న నమ్మకం ఎంతో అర్థం చేసుకోవచ్చున్నారు. ఈ మూడేళ్లలో విసి సాధించిన గణనీయమైన అభివృద్ధి ఏంటి అంటే ఉద్యోగులను సస్పెండ్ చేయుటలో, విద్యార్థులను డిటైన్ చేయటంలో ఎనలేని అభివృద్ధి సాధించారన్నారు. లైబ్రేరీలో సరైన విద్యార్థులకు సరిపడా పుస్తకాలను అందుబాటులో ఉంచాలి, పెంచిన మెస్ చార్జీలు తగ్గించి నాణ్యమైన భోజనం అందించాలి, ల్యాబ్‌లో సరైన సౌకర్యాలు పరికరాలు కల్పించాలి, హాస్టళ్లలో నెలకొన్న సమ స్యలను వెంటనే పరిష్కరించాలి, లేని పక్షంలో త్వరలో యూనివర్సిటీ బంద్‌కు పిలుపునిచ్చి పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతామని దివాకర్‌నాయక్, ఇంద్ర, రుషి, మునేష్, వికాస్, రాజేష్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

: మాట్లాడుతున్న ఎబివిపి నాయకులు

# పిఎం కిసాన్ ఇకెవైసి గడువు పెంపు - ఏఓ చిన్నమ్మ

శింగనమల, జనవరి 6 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ ఇకెవైసి పూర్తి చేసుకోవడానికి మరోసారి గడువు పెంచిందని జన వరి 15 తేదిలోపల ఇకెవైసి పూర్తి చేసుకోవాలని ఏఓ చిన్నమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మండల వ్యాప్తంగా 10,421 మందిరైతులు నమోదు చేసుకోగా అందులో 8,275 మంది రైతులు ఇకెవైసి పూర్తి చేసుకున్నారని, ఇంకా 2,146 మంది పూర్తి చేసుకోవాల్సి ఉందన్నారు. ముఖ్యంగా శింగనమల 194, పెరవలి 228, ఆకులేడు 171, నర్సాపురం 165, చక్రాయపేట 145, రాచేపల్లి 129, తరిమెల 120, సోదనపల్లి 111, జులా కాలువ 107, కల్లుమడి 102, చెన్నవరం 101, సలకం చెరువు 95, మట్లగొంది 89, ఆనందరావు పేట 87, కొరివిపల్లి 65, ఉల్లికల్లు 58, నిదనవాడ 55, లోలూరు 44, పెద్ద జలాలపురం 33, చీలేపల్లి 28, బుడ్డేపల్లి 17, కర్ణాటకపల్లి 2 ఇకెవైసి పూర్తి చేసుకోవాల్సి ఉందని ఆమె తెలిపారు. దగ్గర్లోని కామన్ సర్వీస్ సెంటర్‌లోగాని, గ్రామ సచివాలయాల్లోగాని ఇకెవైసి చేయించుకోవాలని మండల వ్యాప్తంగా 4,654 నార్మల్ ఏరియాగా నమోదు కాగా, ఇప్పటి వరకు 1138 రకాల రబి పంట నమోదు చేయడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా రైతులు పంటలు వేసి ఉంటే కచ్చితంగా పంట నమోదు చేసుకుని ఇకెవైసి పూర్తి చేసుకోవాలని ఆమె తెలిపారు.

ఏఓ చిన్నమ్మ

# టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన డేగల

శింగనమల, జనవరి 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త నాగముని గత 10 రోజుల నుంచి తీవ్ర అనారోగ్యంతో ఉండగా శుక్రవారం ఉదయం ఆయన ఇంటికి టీడీపీ నాయకులు డేగల కృష్ణమూర్తి, ఆయన భార్య డేగల లలితమ్మ వారి కుటుంబాన్ని పరామర్శించి తెలుగు దేశం పార్టీ మీకు అండగా ఉంటుందని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దండు విజయ్‌కుమార్, తరిమెల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తను పరామర్శిస్తున్న డేగల

# సైబర్ అలర్ట్.. జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, జనవరి 6 ప్రభాతవార్త

లోన్ యాపుల జోలికి వెళ్లి సమస్యలు తెచ్చుకోవద్దని జిల్లాఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ప్రజలను ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు. సులువుగా రుణాలు ఇస్తున్నారన్న కారణంతో లోన్ యాప్‌లకు ఆకర్షితులై ఇబ్బందులు కొని తెచ్చుకోకండని, తక్కువ వడ్డీరేటు అంటూ తొలుత ఊరింపులు, ఆకర్షణలు, రుణాలు తీసుకున్నాక ఊహించని వడ్డింపులు, అధిక వడ్డీలు కనిపించని చార్జీల పేరిట యాప్ నిర్వహకులు అధిక మొత్తంలో డబ్బులు గుంజేందుకు సిద్ధమవుతారని గుర్తించండని, ప్రజలు రుణాలు తిరిగి చెల్లించే విషయంలో యాప్ నిర్వహకులు దారుణంగా వ్యవహరిస్తున్నారని తెలుసుకోండని, రుణ గ్రహీతల ఫోన్ల నుంచి వ్యక్తిగత సమాచారాన్ని వినియోగించి బెదిరింపులు, బూత్‌లతో కాల్స్ అండ్ మెసేజ్‌లు, బ్లాక్ మెయిల్స్.. పంపడం జరుగుతుందన్నారు. కావున ఇటువంటి వాటికి ప్రజలు ఆకర్షితులు కారాదని, ఒకవేళ ఇలాంటి సమస్య వస్తే వెంటనే సైబర్‌క్రైంలో ఫిర్యాదు చేయాలని, లేదా 1930కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ కోరారు.

# పవన్ కళ్యాణ్ మెగా కుటుంబ సభ్యులను విమర్శించే స్థాయి మంత్రి రోజాకు లేదు - జనసేన వీర మహిళ శశిరేఖ

## - ఎంతో ఉన్నతమైన విలువలతో కూడిన కుటుంబం మెగా కుటుంబం

అనంతపురం అర్బన్, జనవరి 6 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో రైతాంగాన్ని వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసినా, కౌలు రైతుకుటుంబాల పక్షాన తన సొంత నిధులతో కౌలు రైతు కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉంటున్నటువంటి వ్యక్తి పవన్ కళ్యాణ్. అధికారంలో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి చేయాల్సినటువంటి పనిని కూడా కళ్యాణ్ చేస్తా ఉంటే చూసి ఓర్వలేక పవన్‌కళ్యాణ్ కుటుంబంపై మంత్రి రోజా విమర్శలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రాన్ని దత్తత తీసుకున్నటువంటి వ్యక్తి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ మీరు ఆంధ్ర రాష్ట్రాన్ని నట్టేట ముంచుతా ఉంటే ఆంధ్ర రాష్ట్రానికి ఒక ఆశా కిరణంలా కనిపిస్తున్నటువంటి వ్యక్తి జనసేన అధినేత పవన్ కళ్యాణ్, రాబోవు ఎన్నికల్లో జనసేన ప్రభుత్వాన్ని ప్రజలుకోరుకుంటూ ఉంటే ఈ వైసీపీ ప్రభుత్వం వారి కుటుంబంపై పర్యటక శాఖ మంత్రి రోజా చేత బురద జల్లుతున్నారన్నారు.



జనసేన వీర మహిళ శశిరేఖ

# రేపు సాధన నవలా ఆవిష్కరణ సభ

అనంతపురం, జనవరి 6 ప్రభాతవార్త బ్యూరో

సంబంధిత జిల్లా పరిషత్ సమావేశ భవనంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రముఖ రచయిత శాంతి నారాయణ కార్యక్రమానికి సినీ నటుడు, దర్శకుడు ఆర్.నారాయణమూర్తి ముఖ్య అతిథిగా వస్తుండటం విశేషం. వైఎస్ఆర్ జీవిత సాఫల్య పురస్కార గ్రహీత డా.శాంతి నారాయణ సాధన నవలా ఆవిష్కరణ సభలో పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, విశిష్ట అతిథి రాయలసీమ సాగునీటి సమితి అధ్యక్షులు దశరథ రామయ్య, కేంద్ర సాహిత్య అకామడమి పురస్కార గ్రహీత బండి నారాయణస్వామి, ప్రముఖ కథా రచయిత ఉప్పర పాటి వెంకటేషులు, రాయ లసీమ ఉద్యమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు మాలపాటి అశోక్ వర్ధన్‌రెడ్డి, ప్రముఖ విమర్శకులు తూమర్చ రాజారాం, జనవిజ్ఞాన వేదిక నాయకులు లక్ష్మినారాయణ, రాఘవేంద్ర తదితరులు పాల్గొననున్నారు. రాయలసీమ సాహిత్య సమితి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ప్రజల ందరూ ఆహ్వానితులే అని ప్రముఖ కవి నవలారచయిత శాంతి నారాయణ విజ్ఞప్తి చేశారు.

సాధన నవలా ఆవిష్కరణ సభ పోస్టర్

# టిబి పేషంట్లకు సరుకులు పంపిణీ

నార్పల రూరల్, జనవరి 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో టిబి పేషంట్లకు 6 నెలలకు సరిపడా సరుకులను శింగనమల నియోజకవర్గం టిబి పేషంట్ల ఇన్‌చార్జ్ ఉమామహేశ్వరి చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలో టిబితో బాధపడుతున్న పేషంట్లను ఒక్కొక్కరు ఒకరిని దత్తత తీసుకోవడం జరిగింది. ఆరు నెలలకు సరిపడా సరుకులైన గుడ్లు, నూనె, తదితర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్ యక్రమంలో సూపర్‌వైజర్లు సరోజమ్మ, ప్రమీలబాయి, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# జీ తెలుగులో సూపర్‌హిట్ సినిమా బింబిసార, సరికొత్త సీరియల్ చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతితో కొత్త ఏడాది ప్రారంభం

అనంతపురం కల్చరల్, జనవరి 6 ప్రభాతవార్త

2022 ఏడాదిలోఅద్భుతమైన సీరియల్స్, సూపర్ హిట్ సినిమాలతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది జి తెలుగు. ఇప్పుడు కొత్త ఏడాది 2023లో కూడా ఆడియన్స్‌కు అద్భుతమైన ఎంటర్‌టైన్‌మెంట్ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇందు కోసం ఓ సరికొత్త సీరియల్‌ని ప్రారంభిస్తోంది. అలాగే సూపర్‌హిట్ సినిమా బింబిసారను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ప్రాసారం చేయబోతోంది. ఈ సినిమాను జనవరి 8, 2023 సాయంత్రం 6 గంటలకు ప్రసారం చేస్తోంది. సినిమా కథ విషయానికి వస్తే.. బింబిసారుడు మహాక్రూరుడు, అధికారమే పరమావధిగా త్రిగర్తల సామ్రాజ్యాన్ని పరిపాలిస్తుంటాడు. చివ రికి తన సొంత తమ్ముడైన దేవదత్తుడిని కూడా అధికారం కోసం చంపేయాలని చూస్తాడు. అతడి నుంచి తప్పించుకుని బయపడ్డ దేవదత్తుడు, తనకు అను కోకుండా దొరికిన-మాయ అద్దం సాయంతో తన సోదరుడి అడ్డు తొలగించుకుని తండ్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాన్ని పరిపాలించడం మొదలు పెడ తాడు. మాయ అద్దం వలన బింబిసారుడు ఎక్కిడికి వెళ్లాడు, అతనికి ఎలాంటి అనుభ వాలు ఎదురయ్యాయి. ధన్వం తరిని దక్కించుకోవాలన్న దుష్టుల ఆకాంక్ష ఫలించిందా అనే మిగిలిన కథ, కళ్యాణ్‌రామ్, కేథరిన్ థెరిస్సా హీరో హీరోయిన్లుగా నటించారు. అలాగే మహి గౌతమి, రాఘవేంద్ర ప్రదాన పాత్రల్లో నటిస్తున్న చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి సీరియల్‌గా ప్రారంభిస్తోంది. ఈ సీరియల్ జనవరి 9, 2023 నుంచి సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2:30 లకు ప్రారంభం అవుతుంది. ఈ రెండిటితో కొత్త ఏడాది మొదటి వారంలోనే ప్రేక్షకుల కోసం అద్భుతమైన వినోదాన్ని సిద్ధం చేసింది జీ తెలుగు.

బింబిసారా, చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతిల పోస్టర్

# అక్రమంగా కర్ణాటకకు తరలిస్తున్న 262 క్వింటాళ్ల బియ్యం పట్టివేత

నల్లమాడ జనవరి 06 ప్రభాతవార్త

అక్రమ రవాణాకు పాల్పడుతన్న భారత్‌బెంజ్ లారీ, డ్రైవర్లు అనంతపురం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నల్లమాడ పోలీసులకు అప్పగించారు. ఉమ్మడి అనంతపునరం జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌చార్జ్ ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం వి అండ్ డిఎస్పీ జి.వీరరాఘవరెడ్డి పర్యవేక్షణలో సిఐ ఎం.రామారావు, ఎఇఇ టి.కుళ్లాయిరెడ్డి, పిసిలు మనోహర్ అండ్ మహేంద్రనాథ్‌రెడ్డి, కె.షబ్నమ్, సిఎస్‌డిటి నల్లమడ మండలంలు పక్క రాబడిన సమాచారంతో శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా నల్లమాడ గ్రామం అండ్ మండలం, భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా, నల్లమాడ మొలకవేముల క్రాస్ రోడ్ వద్ద దాడులు నిర్వహించి 262 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యం, భారత్ బెంజ్ లారీలను సీజ్ చేశారు. బత్తల రాజేంద్ర (36) సన్/ఆఫ్ గంగయ్య, కొండకమర్ల (వి), నల్లమాడ(ఎం), బెంజ్ డ్రైవర్‌గాను, జిఎస్ మణికంఠ(22) సన్/ఆఫ్ సుబ్బరాయ, గొల్లపల్లి (వి), బాగేపల్లి తాలూకాను ఐషర్ డ్రైవర్‌గాను, వెంకటరంగారెడ్డి సన్/ఆఫ్ రంగారెడ్డి, నల్లమాడ నివాసి అతను బియ్యం యజమానిగాను, రెండు వాహనాల యజమానిగా గుర్తించారు. తలుపుల, వేంపల్లి, నల్లమాడ మండలం పరిసర ప్రాంతాలకు చెందిన కార్డు హో ల్డర్ల నుంచి తక్కువ ధరకు ప్రజా పంపిణీ బియ్యంను సేక రించి బాగేపల్లి, కర్ణాటక రాష్ట్రంలోని బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయించాలనే ఉద్దేశ్యంతో అక్రమంగా తరలి స్తున్నట్లు విచారణలో తేలింది. ఈసి చట్టం 1955లోని 6(ఎ) ప్రకారం తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవడం కోసం, పైన పేర్కొన్న ముగ్గురు నింధితులపై క్రిమినల్ కేసు నమోదు చేయించి, సీజ్ చేసిన ప్రజా పంపిణీ బియ్యం, ఇద్దరు డ్రైవర్లను నల్లమాడ పోలీసులకు అప్పగించారు.

అక్రమంగా బియ్యం తరలిస్తున్న వాహనాలను చూపుతున్న విజిలెన్స్ అధికారులు

# పర్వతారోహణలో రాణిస్తున్న గ్రామీణ విద్యార్థి ఉపేంద్ర

## - ఆర్థిక సహాయం అందించడంలో టూరిజం శాఖ మంత్రి ఆర్కే రోజా ఫండ్స్ లేవంటూ నిర్లక్షం - సహాయం చేయకపోగా ప్రజాప్రతినిధులు బెదిరిస్తున్న వైనం - దాతలు సహకరిస్తే ఎవరెస్టును ఎక్కేస్తా..

## - ప్రతిభను ప్రోత్సహించడంలో జనసేన ముందుటుంది - అనంత అర్బన్ ఇన్‌చార్జ్, జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

అనంతపురం అర్బన్, జనవరి 6 ప్రభాతవార్త

పర్వతారోణలో రాణిస్తున్న గ్రామీణ విద్యార్థి ఉపేంద్రను ప్రోత్సహించడం లో ప్రభుత్వం విఫలమైంది. ప్రతిభను ప్రోత్సహించడంలో జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుటుందని అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జనసేన జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్ అన్నారు. టిసి వరుణ్‌ని వారి స్వగృ హంలో ఉపేంద్ర మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టిసి వరు ణ్‌తో ఉపేంద్ర మాట్లాడుతూ.. 1 నుంచి 10 తరగతి వరకు స్వగ్రా మంలోనే చదివాను. ఇంటర్ గుర్తిలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలో చది వాను అనంతరం విద్య కోసం అనంతపురంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళా శాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదివే సమయంలో పర్వతాలను అధిరోహించే అవ కాశం వచ్చిందన్నారు. కళావాల నుంచి 25 మందిని ఎంపిక చేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి మొత్తం 130 మందిని రాష్ట్రస్థాయిలో ఎంపిక చేయగా అందులో 25 మందిని తుది జాబితాలో నిలిచానన్నారు. ఇందులో నేను కూడా ఒక్కడిగా ఎంపిక కోసం ఎంతో కష్టపడ్డాను. చాలా డబ్బులు కూడా అవసరం అని ఉపేంద్ర తెలిపారు. మాది పేద కుటుంబమైన పట్టుదలతో పర్వతాలను ఆరోహించానని, ఎన్నో ప్రశంసాపత్రా లు, జ్ఞాపికలు అందుకున్నానని, ప్రతిభ సర్టిఫికట్లను జనసేన పార్టీ నాయకులు చూపించారు. అనంతరం వరుణ్ మాట్లాడుతూ.. ప్రతిభను ప్రోత్సహించడంలో జనసేన పార్టీ ముందు ఉంటుందని సాయం చేస్తుందని భరోసా కల్పించారు. అదే విధంగా టూరిజం శాఖ మంత్రి ఆర్‌కె రోజా దగ్గరకు వెళ్లే ఫండ్స్ లేవని చెప్పడమే కాకుండా, సహాయంచేయకపోగా పై పెచ్చు ప్రజా ప

04ATP06_04ATP06.qxd 06-01-2023 PM 11:22 Page 1



# ప్రజల సంక్షేమమే జగనన్న ధ్యేయం

## - ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు - గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే దుద్దుకుంట

నల్లమాడ జనవరి 06 ప్రభాతవార్త,

ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఇందు కోసం ముఖ్యమంత్రి నాయకత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. శుక్రవారం మండలంలోని నల్లమాడ పంచాయితీలోని చెరువువాండ్లపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. చెరువువాండ్లపల్లి, కొత్తపల్లిలో ఎమ్మెల్యే గడప గడపకు తిరిగి ప్రభుత్వం ద్వార ఆ కుటుంబానికి అందిన పథకాలను తెలియజేశారు. ఇంకా ఏమైన సమస్యలు ఉంటే తెలుసుకొని వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే అక్కడి కక్కడే అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 95శాతం హామీలను నెరవేర్చారని, ఇవ్వనీ హామీలను కూడ అమలు చేశారని గుర్తుచేశారు.రాష్ట్రం విడిపోయి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వెనకడుగు వేయకుండ సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఒక్కోకుటుంబానికి అమ్మవడి, రైతు బరోసా, వైఎస్సార్ ఆసరా మరెన్నో పథకాలు అందించడం మన ముఖ్యమంత్రికే సాధ్యమైందన్నారు.ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. అర్హుల

గడప గడప మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దుకుంట

ైన వారికి త్వరలోనే నూతన ఫించన్లు, పక్కాగృ హాలు మంజూరు చేస్తామని, దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకూ వైఎస్సార్ జలకళ పథకం కింద ఉచితంగా బోరు వేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పొరకల రమణ,ఎంపీపీ సునితాబాయి, రామాంజినేయులు, నరసింహారెడ్డి, కుళ్ళాయ్‌నాయక్, అంజినేయులు నాయక్, కదిరిసాని వేణుగోపాల్,మైనార్టీ నాయకులు ఎన్‌హెచ్ బాషా, డీలర్ శ్రీనివాసరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నల్లచెరువు, జనవరి 6, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు ఎంపిడిఓ శకుంతల ఏర్పాటుచేసిన నూతన పెన్షన్‌ల పంపిణీ కార్య క్రమంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొని లబ్ధిదారులకు నూతన పెన్షన్‌లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారంలోకి వచ్చిన వెంటనే అవ్వ తాతలకు దేశంలోనే ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో 64 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ ఇస్తున్నారని, ప్రతి నెల ఒకటో తేదిన ఒక్క నెల కూడా ఆపకుండా మీ వాలంటీర్ మీ తలుపు తట్టి అందించడం జరుగుతున్నదన్నారు. నల్లచెరువు మండంలో మొత్తం పెన్షన్ లబ్ధిదారులు 5 వెల మందికి రూ. 1 కోటీ 50లక్షల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తోం దని, రూ. 2250 రూపాయల నండి ఈ మొత్తాన్ని విడతలవారిగా పెంచుతూ రూ. 3000 రూపాయలు 2024 ఏడాది జనవరి మాసంలో ప్రతి అవ్వ తాతకి అందజేస్తామన్నారు. ఈ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం నుండి రూ. 2750 రూపాయలు పెంచిన పెన్షన్‌ను రాష్ట్ర వ్యాప్తంగా గల 64 లక్షల మంది పెన్షన్‌ధారులకు పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. 1వ తేది రాగానే గంట కొట్టినట్లు అవ్వ తాతలకు తలుపు తట్టి వాలంటీర్ పెన్షన్ అందజేయడం జరుగుతు న్నదన్నారు. ప్రతి నెల రూ. 1800 కోట్ల రూపా యలు కేవలం పెన్షన్ ఇవ్వడా నికి ఖర్చు చేయడం జరు గుతున్నదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి మనందరి ఆశీస్సులు

నూతన పెన్షన్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ఎల్లవేళలా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, జెడ్పిటిసి బసిరెడ్డి అనిత, వైస్ ఎంపిపి నారా యణ స్వామి, బిసి కార్పో రేషన్ స్టేట్ డైరెక్టర్ శంకర్, సర్పంచ్‌లు పంఛ రత్నమ్మ, యూసఫ్, శ్రీనాథ్ ండ్లి,హైటెక్ రమణ, రమణారెడ్డి, గంగాదేవి, సమీవుల్లా, ఎంపిటిసిలు భాస్కర్‌రెడ్డి, సుజాత, లక్ష్మీదేవి, రమణారెడ్డి, కోఆప్షన్ బట్టి హైదర్‌వలి, మాజీ టెంపుల్ చైర్మెన్ ఆనంద్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు జయచంద్రారెడ్డి, డైరెక్టర్‌లు ఆదిమూర్తి, చంద్రశేఖర్‌రెడ్డి,మాజీ సర్పంచ్‌లు రవికుమార్‌రెడ్డి, సుధాకర్, బీసీ సెల్ లక్ష్మీపతియాదవ్, నరసింహారెడ్డి, జిలాన్, రామాంజినేయులు, గోవిందరెడ్డి, చెన్నకేశవరెడ్డిలు పాల్గొన్నారు.

# సక్రమమైన పౌష్టికాహారాన్ని అందించండి - జడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ

బుక్కరాయసముద్రం, జనవరి 6 ప్రభాతవార్త

విద్యార్థులకు సక్రమైన పౌష్టికాహారాన్ని అందించాలని జడ్పీ చైర్ పర్సన్ బోయగిరిజమ్మ సంబందిత ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం బుక్కరాయ సముద్రం మండల పరిదిలోని కొర్రపాడు జిల్లాపరిషత్ హై స్కూల్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్ల డుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల కోసం ఎక్క డ రాజిలేని విధంగ సకల సౌకర్యాలు కల్పిస్తూ ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదవాలని కోరికను నెరవేరుస్తూన్నారు.విద్యార్థులకు ఎందులోను లోటు లేకుండా చూడాలని ఎక్కడా రాజీ పడకుండ విద్యార్థులకు నాణ్యమైన విద్యను మంచి పౌష్ఠకాహారాన్ని అందించాలని సూసిం చారు.విద్యార్థులకోసం అమ్మఒడి, విద్యాదీవెన, ఫీజురియంబర్స్ మెంట్,తదితర విద్యాపథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచే వారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజనం యొక్క నా ణ్యతను పరిశీలించి తగు సూ చనలు తెలియజే శారు.ఈ కార్య క్రమంలో వారి వెంట జడ్పిటీసి నీలం భాస్కర్ ,ఎంపిపి సునీత,కొర్రపాడు ఉప సర్పంచు శ్రీనివాస్‌రెడ్డి, కొర్ర పాడు భాస్క ర్‌రెడ్డి,రాష్ట్ర మహి ళవి భాగ కార్యదర్శి మనేరికొండమ్మ, రాధమనోహర్‌రెడ్డి, శ్రీని వాస్‌రెడ్డి,ల క్ష్మినారాయణ, బయ పరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

# జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

## - సినిమాల మోజులో పురం ప్రజలను మరిచిపోయిన బాలయ్య

## - గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్

లేపాక్షి, జనవరి 6 ప్రభాతవార్త

రాష్ట్రాభివృద్ధి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎ ంఎల్‌సి షేక్‌మహమ్మద్‌ఇక్బాల్ పేర్కొన్నారు. శుక్రవారం కోడిపల్లి, విభూతిపల్లి గ్రామాల్లో మండల కన్వీనర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి జగనన్న అంది స్తు న్న సంక్షేమ పథకాల అమలు తీరు ను ప్రజలకు తెలి యచేశారు. ఈ సంద ర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ చంద్రబాబు డ్రోన్ కెమెరాలతో ఫోటో లకు ఫోజులు ఇచ్చి జనాల ప్రాణాలను బలి తీసుకున్నారని వద్దని చెప్పిన దానికి మాపై దుష్ప్రచారం చేస్తున్నాడని విమర్శించారు. ముఖ్య మంత్రి జగన్‌మో హన్‌రెడ్డి ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తుంటే ఓర్వలేని తెలుగుదేశం పక్షం వారు మాపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. హిందూపురం ఎమ్మెల్యే బాలయ్య సినిమాల మోజులో హిందూపురం ప్రజలను మర్చిపో యారన్నా రు. డబ్బుల కోసం నియోజకవర్గం ప్రజల కష్టాలు పట్టించు కోకుండా నిత్యం షూటింగ్‌లతో బాలయ్య బిజీగా వున్నారన్నారు. అదేవిధంగా కొండూరు వేణు గోపాలరెడ్డి మాట్లాడుతూ కోడిపల్లి పంచాయతీ మా పంచాయతీ లాంటిదని గతంలో తెలుగుదేశం అధికారంలో వున్నప్పుడు నీటి సమస్యతో ప్రజలు చాలా అవస్తలు పడుతుంటే తన సొంత ని ధులతో ఒకటి న్నర లక్ష రూ పాయలు వెచ్చి ంచి నూతన బోరు వేయించామన్నారు. మా జీ ఎమ్మెల్యే అబ్దుల్ గని మా ట్లాడుతూ 30 సంవత్సరాల నుండి హిందూపురం తెలుగుదేశం పార్టీ

నూతన పెన్షన్ అందచేస్తున్న ఎంఎల్‌సి

కంచు కోటగా వున్న హిందూ పురంలో వచ్చే ఎన్నికల్లో వైసిపి జెండా ఎగుర వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బోనాల శ్రీనివా సరెడ్డి, వైస్ ఎంపిపి లీలావతి, స్థానిక సర్పంచు మంజునాథ్, పులిమితి సర్పంచు నారాయణ, ప్రభాకర్, కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దార్ కె. బాబు, ఎంపిడిఓ నరసింహనాయుడు, ఎంఇఓ నాగరాజు, విద్యుత్ ఎఇ వెంకటేశ్వర్లు, తదితర అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి వైఎస్ జగన్ - ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుత్తి, జనవరి 6 ప్రభాతవార్త

దళారితనం లేకుండా కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నవరత్నాల రూపేనా సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్య మంత్రి వైఎస్ జగన్ లక్ష్యమని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మార్కెట్‌యార్డులో శుక్రవారం వైఎస్ఆర్ పెన్షన్ కానుక పెంపు వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా మున్సిపాలిటీలో మంజూరైన 105 పెన్షన్లతో పాటు గ్రామీణ ప్రాంతాలకు మంజూ రైన 245 నూతన పెన్షన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అదేవిధంగా దశల వారి పెన్షన్ పెంపు కార్య క్రమంలో 2750 పెన్షన్ చొప్పున పేదలకు అందచేశారు. అనంతరం సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తదుపరి కమీషనర్ లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టే హామీలు ఇచ్చే రాజకీయాలకు భిన్నంగా ఇచ్చిన మాట ప్రకారం 99.7 శాతంపైగా హామీలు నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని ఆయన అన్నారు. ఇచ్చిన మాట కోసం ఎంతైనా కష్టపడే మన స్తత్వం వున్న సిఎం జగన్ రాష్ట్రానికి సిఎం కావడం అదృష్టమన్నారు. గడప గడపకు వచ్చిన సమస్యలన్నింటిని దశల వారిగా పరిష్కరిస్తా మని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి విశా లాక్షి, జెడ్‌పిటిసి రాధికా యాదవ్, మున్సిపల్‌వైస్‌చైర్మన్లు వరల క్ష్మి, పద్మలతారెడ్డి, వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివా

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వైవిఆర్

సరెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధ న్‌రెడ్డి, జిల్లా నాయకులు మధుసూదన్‌రెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, గురు ప్రసాద్ యాదవ్, సివి రంగారెడ్డి, మీడియా సెల్ కన్వీనర్ వరదరాజులు, పోలింగ్ బూతు కన్వీనర్ రంగస్వామి, కౌన్సిలర్లు నజీర్, ఫారుక్, వాల్మీకి శివ, సుబ్బయ్య, ఖాజాఖాన్, సుజాతమ్మ, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్, ఇమాం హుసేన్, చంద్రశేఖర్, షెక్షావలి, రామాంజినేయులు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గార్మెంట్స్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే

కదిరి, జనవరి 6 ప్రభాతవార్త

కదిరి పట్టణ పరిధిలోని మదనపల్లె రోడ్డులో ఎస్.బాబ్‌జాన్ నూతనంగా ఏర్పాటు చేసిన అమరావతి గార్మెంట్ షాపును కదిరి ఎమ్మెల్యే డా.పివి సిద్దారెడ్డి చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ.. కదిరి పట్టణంలో మన్నిక కలిగి తక్కువ ధరకే అమరావతి గార్మెంట్స్ షాపులో నూతన వస్త్రాలను అందుబాటులోకి తేవడం హర్షించ దగ్గ విషయమని, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజుమున్సీసా సాధిక్, కౌన్సిలర్లు షాను, నూరుల్లా తధితరులు పాల్గొన్నారు.

నూతన గార్మెంట్స్ షాపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

# ఘనంగా శ్రీ కన్యకాపరమేశ్వరి ప్రాకారోత్సవం

పామిడి, జనవరి 06 ప్రభాతవార్త

శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయం నందు దనుర్మాస ఉత్సవాలను పురష్కరించుకుని శుక్రవారం ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో అమ్మవారి ప్రాకారోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. శివ ముక్కోటి ధనుర్మాస పూజలు చేపట్టి లలితసహస్రనామ పాయరాణం, ప్రార్థన మంజరి పఠించారు. వేకువజామున స్తోత్రాలను పఠించి శ్రీకృష్ణ, ఆండాళ్, శివ అష్టోత్తర శతనామ వాలి పూల పూజలను చేపట్టారు. ముకుందమాల, లింగాష్టకం గానం చేశారు. మహామంగళ హారతి గావించి తీర్థప్రసాదాలను అందజేశారు. భక్తులు పెద్దఎత్తున తరలిరావటంతో దేవాలయ ంలో ఆద్యాత్మిక శోభ సంతరించుకుంది. వందేళ్ళకు ఒక్కసారి పున్నమి, ఆరుద్ర నక్షత్రం శుక్రవారం రావటం ఆరుద్ర నక్షత్రం శివుని జన్మ నక్షత్రం కావటాన్నియ శివముక్కోటి అంటారని ఆర్యవైశ్యసంఘం, ధనుర్మాస భక్తమండలి, వాసవి మాతృమండలి సభ్యులు తెలియజేశారు.

అమ్మవారి ప్రాకారోత్సవం జరుపుతున్న భక్తులు.

# జిసిడివో రెబెకాపై విచారణ

వార్త ప్రభావం

అనంతపురం న్యూటౌన్, జనవరి 6 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సమగ్రశిక్షలో జిసిడివోగా పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ రెబెకాపై శుక్రవారం సాయంత్రం అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆర్జేడీ-డీఈవో యం.వెంకట క్రిష్ణారెడ్డి విచారణ చేశారు. ఆమె జిసిడివో పోస్టుకి అర్హులు కాకపోయి నప్పటికీ అడ్డగోలుగా రావడ ంపైన,కెజిబివిల పర్యవేక్షణను గాలికి వదిలేయడంతో అందులో చోటు చేసుకు న్న పలు ఘటనలపై ఇటీవల వార్త దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితం అయ్యాయి. అదే విధంగా విద్యార్థి సంఘాలు కూడా జిసిడివోపై స్పందనలో కలెక్టర్‌కి పలు మార్లు ఫిర్యాదు చేయడం జరిగింది.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్జేడీ-డీఈవో అనంతపురం డీవైఈవో పద్మప్రియ సమక్షంలో జిసిడివోని విచారించడం జరిగింది. మీరు జిసిడివో పోస్టులోకి ఏ విధంగా వచ్చారని, అసలు మీరు ఆ పోస్టుకు దరఖా స్తు చేసుకున్నారా? లేదా? అని, ఏ నోటిఫికేషన్‌లో ఏ పోస్టుకు దరఖాస్తు చేసుకున్నారని, మీరు జిసిడివోగా చార్జ్ తీసుకున్నప్పటీ నుంచి ఇప్పటి వరకు ఎన్ని కెజిబివిలను తనిఖీ చేశారని, జాబ్ చార్ట్ ప్రకారంగా విధులు నిర్వర్తిస్తున్నారా అని, ఆర్జేడీ వివిధ రకాలుగా ప్రశ్న లు వేసి జిసిడివో నుంచి సమాధానం రాబట్టారు. అదే విధంగా ఆమె జిసిడివోగా చార్జ్ తీసు

జిసిడివోను విచారణ చేస్తున్న ఆర్జేడీ-డీఈవో యం.వెంకట క్రిష్ణారెడ్డి

కున్నప్పటీ నుంచి ఇప్పటి వరకు ఎన్ని కెజిబివిలను తనిఖీ చేశారో అందుకు సంబంధించిన రికార్డులను, నియామక ఉత్తర్వులను, జాబ్‌చార్ట్, సమగ్రశిక్ష కార్యాలయం అటెండెన్స్, తదితర రికార్డులను పరిశీలించినట్లు సమాచారం. విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఆర్జెడీ-డీఈవో తెలిపారు.

# ప్రభాకర్‌చౌదరి దిగజారుడు రాజకీయాలు

## - అనంత వెంకటరెడ్డి కృషి వల్లే జిల్లాకు కృష్ణా జలాలు - విగ్రహాలపై ప్రభాకర్ చౌదరి రాజకీయం తగదు - నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, జనవరి 6 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని నగర మేయర్ మహ్మద్ వసీం విమర్శించారు. నగర పాలక సంస్థలోని మేయర్ ఛాంబర్‌లో శుక్రవారం స్థానిక కమటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి వాటిని ఆమోదించారు. అనంతరం మేయర్ వసీం మాట్లాడుతూ.. స్టాండింగ్ కమిటీ సమావేశంలో 19 అంశాలపై చర్చించి ఆమోదించడం జరిగిందన్నారు. ఇందులో ప్రధానంగా అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్తయ ఇవ్వడం జరిగిందన్నారు.

నగరంఓలని అన్ని డివిజన్ల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి తన ఉనికి చాటుకునేందుకు దిగజారుడురాజకీయాలకు పాల్పడు తున్నారని అందులో భాగంగానే నగరంలో విగ్రహాల ఏర్పాటుపై రాజకీయా నికి తెర లేపారని ఆరోపించారు. నగరంలో బళ్లారి బైపాస్ నుంచి పంగల్ రోడ్డు వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ పనుల వల్ల రోడ్డుపై ఉన్న విగ్రహాలన్నింటిని తొలగించి భద్రంగా భద్రపరచడం జరిగిందన్నారు. త్వరలోనే ఎంపి,ఎమ్మెల్యే, జిల్లా అధికారులతో కలిసి చర్చించి తొలగించిన విగ్రహాలను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పరిస్థితుల్లో అందరికీ ఆరాధ్యుడైన ఫాదర్‌ఫెర్రర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభాకర్ చౌదరి రాజకీయం చేయడం తగదన్నారు. అదే విధంగా దివం గత నేత అనంత వెంకట రెడ్డి విగ్రహంపై కూడా ప్రభాకర్‌చౌదరి చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. ప్రభాకర్ చౌదరి ఎన్ని జిమ్మిక్కులు చేసినా నగర ప్రజలు నమ్మరని మేయర్ వసీం స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్టాండింగ్ క మిటీ సభ్యులు బోయ సుమతి, శ్రీనివాసులు, టివి చంద్రమోహన్‌రెడ్డి, ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నగర మేయర్ మహ్మద్ వసీం

# మున్సిపాలిటీ అనుమతి లేకుండా లే ఔట్లు వేయరాదు

## - కమిషనర్ శ్రీహరిబాబు

కదిరి, జనవరి 6 ప్రభాతవార్త

కదిరి మున్సిపాలిటీ అధికారులు, టౌన్‌ప్లానింగ్ అధికారుల అనుమతులు లేకుండా అక్రమంగా స్థలాల్లో లే ఔట్లు వేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కదిరి మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఇందులో భాగంగా శుక్రవారం ఒక ప్రకటనలో భాగంగా పురపాలక, పట్టణ అభివృద్ధి గుంటూరు శాఖవారి ఆదేశాల మేరకు కదిరి పురపాలక పరిధిలోని ఖాళీ భూములు 31-8-2019లోపల రిజిస్ట్రార్ అయిన స్థలాలకు మాత్రమే నూతన భవనాల నిర్మాణాలకు అనుమతులుమంజూరు చేస్తామన్నారు. అలా కాకుండా తేదిన పైబడి స్థల యజమానులు లే ఔట్లు వేసి క్రయ విక్రయాలు జరిపితే అటువంటి అక్రమ లే ఔట్లకు నూతన భవన నిర్మాణాలకు ఎట్టిపరిస్థితుల్లో మంజూరు చేయమన్నారు.

ప్రస్తుతం సైదాపురం ఎన్‌జీఓ కాలనీలోని వెనుక భాగాన ఉన్న 38/1, 2, 5, 6లలోని 4.50 ఎకరాల్లో 88 ప్లాట్లుగా విభజించి సరిహద్దులు చూపకుండా సంబంధిత యజమానులు క్రయ విక్రయాలు జరుపుతున్నట్లు తమకు ఫిర్యాదులు వచ్చాయన్నారు. కావున సదరు యజమానులు వేసిన అక్రమ లే ఔట్లలో క్రయ విక్రయాలు జరపకుండా పుర ప్రజలు తమకు సహకరించాలని ఆయన కోరారు.

# బ్యాంకు చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఘన సన్మానం

అనంతపురం, జనవరి 6 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో ముస్లిం ఐక్య వేదిక ఐఎంఎం మహబూబ్‌బాషా, ఎంఎండి ఇమామ్, గరీబ్ దరధ్ జిల్లా ముస్లిం ఐక్య వేదిక నిజాం లబ్బిక్ ట్రావెల్స్ జాఫర్, హామీ బషీట్, రియాజ్, పీరా, బాబావలి జాకీర్ ఫర్వేజ్ బాబా మసూద్ శబ్బేర్ శైక్షావలి జాఫర్ వలి శైక్షావలి, జీలాన్ నూర్ మహ్మద్ వెంకటాద్రి, సైఫుద్దీన్ షేక్షావలి, సాధిక్ వీరి ఆధ్వర్యంలో అనంతపురం అర్బన్ బ్యాంకు చైర్మన్ మురళీధర్‌కి వైస్ చైర్మన్ బోయ కృష్ణకుమార్‌కి డైరెక్టర్ గోల్డ్ బాషాకి మాజీ కాపుకార్పోరేషన్ డైరెక్టర్ రాయల మురలీ మోహన్‌కి ఘనంగా సన్మానించి సత్కరించడమైంది. రాబోవు రోజుల్లో ముస్లిం బలిజల ఐక్యత చాటి వచ్చే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో బలిజలకు ముస్లింలకు కచ్చితంగా పార్లమెంట్‌ఎమ్మెల్యే సీటు ఇవ్వాలని ముస్లింలు ఐక్యంగా పోరాటం చేయాలని ముస్లిం మత పెద్దలు పిలుపునిచ్చారు. టౌన్ బ్యాంకు చైర్మన్‌గా జెఎల్ మురళీధర్, బ్యాంకుని అభివృద్ధి పథంలో నడిపి అందరి మన్ననలు పొంది రెండవ సారి ఘన విజయంతో 12 మంది డైరెక్టర్లు గెలిపించుకోగలిగాడు. ఒక చైర్మన్‌గా ముస్లింకి బలిజలకు బిసిలకు అందరికీ అందుబాటులోఉండే సహాయం చేయగలిగాడు. ఇదే ఎమ్మెల్గేయా బలిజలుగాని, ముస్లింలు కానీ అయితే ఎంత మందికి సహాయం చేయగలరు కులానికి అని అందరూ గుర్తుంచుకోవాలి, కచ్చితంగా రాబోయే ఎన్నికల్లో అసెంబ్లీ పార్లమెర్ సీటు కచ్చితంగా బలిజలకు ముస్లింలకు రాజకీయ ప్రాధా న్తయ కల్పించాలని రాయసీయ పరాఠ్ట నాయకులకు కోరారు. అనంతపురంలో అత్యధికంగా ముస్లింలు, బలిజలు ఉన్నారు. కాబట్టి ఈసారి ఎన్నికల్లో బలిజలకు ముస్లింలకు కచ్చితంగా ప్రాతినిధ్యం ఇవ్వాలని రాజకీయ పార్టీ నాయకులకు గట్టిగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సుమారు 200 మంది నాయకులు, ముస్లిం మత పెద్దలు పవన్ కుమార్, అనిల్‌నాయుడు, జీలాన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు చైర్మన్, వైస్ చైర్మన్‌లను సన్మానం చేస్తున్న దృశ్యం

# .ప్రజలకు మెరుగైన వైద్యం అందించండి - కదిరి ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

కదిరి, జనవరి 6 ప్రభాతవార్త

కదిరి ఏరియా వైద్య శాలలో పది మండలాల నుంచి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి పేర్కొన్నారు. ఈ ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే అధ్యక్షతన ఏరియా వైద్య శాలలో హెచ్‌డిఎస్ సమావేశం నిర్వహి ంచారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ.. కదిరి ఏరియా ఆసుపత్రిని రాష్ట్రంలోనే ఒక స్థాయికి తీసుకొచ్చిన ఆసుపత్రి సూపరింటె ండెంట్‌తోపాటు సిబ్బందిని, శానిటరి సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్రముఖ్యమంత్రి వైద్య రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ వైద్య శాలలో అదనపు వైద్య సేవలను కల్పిస్తున్నారన్నారు.

అత్యాధునిక పరికరాలు, ఆక్సీజన్ సిలెండర్లు ఎప్పటికప్పుడు అందుబాటులోకి టీసుకురావడం జరిగిందన్నారు. కాబట్టి ఆసుపత్రికి వచ్చే రోగులను రెఫరెన్స్ పేరిట ఇతర వైద్యశాలలకు తరలించే ప్రక్రియ మానుకోవాలని, అనంతరం నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపరిటెండెంట్ డాక్టర్ హుస్సేన్, కమిటీ

హెచ్‌డిఎస్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

సభ్యులు నాగమల్లు ప్రసాద్, నజుమున్సీరా, మధుసూధన్‌రెడ్డి, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.